# డిజిపి కార్యాలయం వద్ద బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆందోళన

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త::** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి పోలీ సులు సరైన విధంగా స్పందించడం లేదని ఆరోపిస్తూ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆదివారం నాడు డిజిపి కార్యాలయం వద్ద ఆందోళన చేబట్టి ంది. బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో పలువురు నాయకులు పాల్గొ న్నారు. సాయి భగీరథ్ 17 యేళ్ల బాలికను మద్యం తాగించి పలుమార్లు అత్యాచారం చేసినట్లు ఆధారాలున్నా పోలీసులు కేవలం కేసు నమోదు వరకే పరిమితం అవడం సరైంది కాదని శ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు. మైనర్ బాలిక పట్ల కేంద్ర మంత్రి కుమారుడు దారుణంగా వ్యవహరించడాన్ని పోలీసు శాఖ సమర్థించడం ఎంతవర కు న్యాయమని ఆయన ప్రశ్నించారు. సాయి భగీరథ్‌పై నమోదైన కేసులో పోలీసుల విచారణ వేగ వంతంగా సాగాలని, నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని, బాధిత బాలికకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం నాయకులు తుంగబాలు, పడాల సతీష్, నితీష్, జంగయ్య, శ్రీనునాయక్, రాహుల్, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు. కాగా డిజిపి కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం నాయకులను పోలీసు లు అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌లో స్థానిక బిఆర్ఎస్ నాయకులు వారిని పరామర్శించారు.

# తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకొచ్చి తీరుతాం

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** ప్రధాని మోడీ నాయకత్వంలో నితిన్ నబిన్ ఆధ్వర్యంలో తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకొచ్చి తీరుతామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. జై శ్రీరాం...జై



తెలంగాణ.... నినాదాలతో కాంగ్రెసోళ్ల చెవుల్లో రక్తం కారాలే అన్నారు. జై శ్రీరాం అంటే డబ్బులే కాదు....కాంగ్రెస్, బిఆర్ఎస్ గుండెల్లో రాళ్లు కూడా పడుతున్నయని, జై శ్రీరాం నినాదాలతో బెంగాల్‌లో అరాచకాలు పోయాయి....జై శ్రీరాం నినాదంతోనే బెంగాల్‌లో అధికారంలోకి వచ్చిందన్నారు. బెంగాల్ తరువాత మన నెక్స్ట్ టార్గెట్ తెలంగాణే అన్నారు. బెంగాల్ గెలుపుతో ఆ పార్టీల నేతల్లో వణుకు మొదలైందని, కాంగ్రెస్, బిఆర్ఎస్ పునాదులు కదులుతున్నయని అన్నారు. ఢిల్లీ నుండి మోడీ నిధులు తెస్తుంటే... కాంగ్రెసోళ్లు తెలంగాణ సొమ్మును ఢిల్లీకి పంపుతున్నారని అన్నారు. హిందీ మాట్లాడే మోడీ నిధుల వరద పారిస్తుంటే....తెలుగు మాట్లాడే రేవంత్ రెడ్డి నిధులు ఢిల్లీకి దోచిపెడుతున్నారని మండిపడ్డారు. మోడీ 12 లక్షల కోట్లు ఇస్తే....రేవంత్ రెడ్డి తెలంగాణకు చిప్ప చేతికిచ్చాడని, బిజెపి కార్యకర్తల పోరాటాలవల్లే గడీలు బద్దలయ్యాయని అన్నారు. బిజెపి కార్యకర్తల బలిదానాలను, త్యాగాలను వృథాగా పోనివ్వం అన్నారు. దేశం, ధర్మం కోసం ఎందాకైనా కొట్లాడాలనే ఆర్ఎస్ఎస్ ఉగ్గుపాలతో పెరిగినోళ్లం, మీ తాటాకు చప్పుళ్లకు బెదిరే ప్రసక్తే లేదన్నారు. భయపెడితే భయపడటానికి నేను ఫామ్ హౌస్‌లో ఎలుకను అనుకుంటున్నరా? అంటూ ప్రశ్నించారు. అయ్య ఆస్తి మీద.. అయ్య పేరు మీద ఎదిగిన నాయకుణ్ణి కాదు. బిజెపి సైనికులం...మోడీ శిష్యులం అన్నారు. ప్రాణం పోయినా తప్పు చేయమన్నారు. తప్పు చేసే వాళ్లను వదిలిపెట్టబోం అన్నారు. బిజెపి తలదించుకునే పని నేను అసలే చెయ్యం, అవినీతి, అక్రమాలు, అరాచకాలు చేస్తూ తెలంగాణను ముంచినోళ్లే ఎదురుదాడి చేస్తుంటే, ఏ తప్పు చేయనోళ్లం ఊకుంటమా? అన్నారు. అగ్గి పుట్టిద్దాం, ఆ అగ్గిలో అవినీతి, కుటుంబ పార్టీలను కాల్చి బూడిద చేద్దామని, మీరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా నాయల్దీ తగ్గేది లేదు. బరబార్ బరి గేసి నిలబడతా... కలబడతామని బండి సంజయ్‌కుమార్ అన్నారు.

# తెలంగాణ శీఘ్ర అభివృద్ధికి ఆర్థిక చేయూత ఇవ్వండి: మల్లు రవి

హైదరాబాద్,మే10,ప్రభాతవార్త: తెలంగాణ వేగిరతరంగా అబివృద్ధి చెందేందుకు ఆర్థికంగా కేంద్రం చేయూత ఇవ్వాలని తెలంగాణ దిశ(డిస్ట్రిక్ డవలప్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్)కమిటి మెంబర్ ఎంపి మల్లు రవి డిమాండ్ చేశారు. మల్లు రవి ప్రధానమంత్రికి లేఖ రాసూనత రీజినల్‌రింగ్ నిర్మాణంకు వందశాతం నిధులు మంజూరు చేయాలని అనుమతులు కూడా ఇవ్వాలని కోరారు. ఉత్తర దిశ రింగ్‌రోడ్‌కు వెంటనే ఆర్థిక పరమైన అనుమతులు జారీచేయాలని కోరారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంకు జాతీయహోదా ఇవ్వాలని, హైదరాబాద్ మెట్రో రెండవ దశ పనులకు వెంటనే అనుమతి ఇవ్వాలని కోరారు బాపు ఘాట్ సరోవర్‌కు రక్షణశాఖ నుంచి అనుమతులు ఇవ్వాలని మూసీ నది పునర్జీవనం కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరుతూ లేఖ రాసినారు. హైదరాబాద్-బెంగుళూర్ హైస్పీడ్ కారిడార్ ఏర్పాటు, సిగ్నల్‌ఫ్రీ హైదరాబాద్ కారిడార్ రేడియల్ రోడ్లకు 45వేల కోట్లు మంజూరు చేయాలనీ కోరారు. మొత్తంగా 16డిమాండ్లతో లేఖ రాసారు.



ధర్నాలో పాల్గొన్న మధుసూదనచారి, కోదండరామ్, శ్రీనివాస్‌గౌడ్, సత్యం, శంకరయ్య, జాజుల తదితరులు

# బిసి ప్రధాని మోడీ 80 కోట్ల మంది బిసిలకు ఏంచేశారో చెప్పాలి

## అఖిలపక్షాలు, బిసి సంఘాలు డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 10, ప్రభాతవార్త:** తాను బిసినని చెప్పుకుంటున్న ప్రధాని నరేంద్రమోడీ 11యేళ్ల పాలనలో దేశంలోని 80 కోట్లమంది బిసిలకు ఏంచేశారో చెప్పాలని పలువురు బిసి ప్రజాప్రతినిధులు, బిసి సంఘాల నాయ కులు ప్రశ్నించారు. దేశంలో జంతువులకు లెక్కలు ఉన్నాయి కాని అత్యధిక జనాభా కలిగిన బిసిలకు మాత్రం లెక్కలు లేవని, ఎస్సీ, ఎస్టీల కులగణన మాదిరిగానే బిసిల జనగణన చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. నరేంద్రమోడీ తెలంగాణ రాష్ట్ర పర్యటన సందర్భంగా అఖిల పక్ష పార్టీలు, బిసి సంఘాల జెఎసి ఆధ్వర్యంలో ఆదివారం గన్‌పార్కు ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే వి.శంకరయ్య, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, సిపిఎం నాయకుడు అబ్బాస్ ప్రసంగించారు. చట్టసభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, బిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి బడ్జెట్‌లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

# జాతీయ రహదారుల అభివృద్ధిలో వేగం పెంచండి

## ఎన్‌హెచ్ఎఐ ఛైర్మన్ సంతోష్‌కుమార్‌యాదవ్‌తో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** జాతీయ రహదారుల అభివృద్ధిలో వేగం పెంచాలని ఎల్‌బి నగర్ నుంచి హాయత్‌నగర్ వరకు 7.1కి.మి నిర్మించే డబుల్ డక్కర్ రోడ్‌కు సహకరించాలని ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ తో ఆదివారం హైదరాబాద్ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి భేటీ అయ్యారు. రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ(ఎన్ హెచ్ 65) విస్తరణ పనులు ప్రారంభం పై ప్రత్యేకంగా చర్చించారు. నిత్యం యాక్సిడెంట్స్ తో డెత్ రోడ్ గా పిలువబడుతున్న హైదరాబాద్ విజయవాడ రహదారి 8లేన్ విస్తరణ పనులు వీలైనంత త్వరగా చేపట్టాలని కోరారు. ఇదే రహదారిలో ఎల్బీనగర్ నుండి హాయత్ నగర్ వరకు నాగపూర్ తరహాలో 7.1కి.మీ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, డిపిఆర్ మోర్త్ కు పంపిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. హైదరాబాద్ విజయవాడ, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ పూర్తి చేసి అతి త్వరలో పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్‌హెచ్ ఎఐ ఛైర్మన్ మంత్రికి వివరించారు. రాష్ట్రంలో ఎన్ హెచ్ ఎఐ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న, చేపట్టబోయే పలు ప్రాజెక్టుల అంశాలు ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వామ్యంగా నిలిచే ప్రాజెక్టులు త్వరగా పూర్తయేలా చూడాలని ఎన్‌హెచ్ఎఐ ఛైర్మన్‌ను మంత్రి కోరారు.
రాష్ట్రంలోని పలు ఎన్ హెచ్ ఎఐ ప్రాజెక్ట్స్ పై చర్చించి వాటి సాధ్యాసాధ్యాల నివేదికలు పరిశీలించారు. మంత్రి వెంట రోడ్లు భవనాలు శాఖ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,ప్రత్యేక కార్యదర్శి ప్రావిణ్య,సి.ఈ లు ధర్మారెడ్డి,రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ అభివృద్ధికి సహకరించండి

## ప్రధానమంత్రి నరేంద్రమోడీకి మహేష్‌కుమార్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటుపై సమయం సందర్భంలేకుండా విషం చిమ్మడం కేంద్రంలోని బిజెపి పాలకులు మానుకొని సమగ్ర అభివృద్ధికి సహకారం అందించాలని ప్రధానమంత్రి నరేంనరదమోడీకి టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కోసం ఆదివారం హైదరాబాద్‌కు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ బహిరంగలేఖ రాస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్2కు వెంటనే కేంద్ర ఆమోదంచి రూ.38,595 కోట్ల మెట్రో విస్తరణ ప్రాజెక్టును జాయింట్ వెంచర్‌లో చేపట్టాలని విజ్ఞప్తి లేఖలో డిమాండ్ చేశారు. జాతీయ స్థాయి అర్బన్ రివర్ రీస్టోరేషన్ ప్రాజెక్టుగా గుర్తిస్తూ మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు ప్రత్యేక ఆర్థిక సహాయం ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. బాపూఘాట్ గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ అనుమతులు ఇవ్వాలని అభ్యర్థించారు. రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగానికి ఫైనాన్షియల్ అనుమతులు వెంటనే ఇవ్వాలని కోరారు. దక్షిణ భాగం నిర్మాణానికి కూడా కేంద్ర అనుమతులు మంజూరు చేయాలన్నారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును 100 శాతం కేంద్ర నిధులతో చేపట్టాలని డిమాండ్ చేశారు. హైదరా బాద్- అమరావతి-బందర్ పోర్ట్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని లేఖలో పేర్కొ న్నారు. హైదరాబాద్-బెంగళూరు హైస్పీడ్ కారిడార్ అభివృద్ధికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. రేడియల్ రోడ్ల నిర్మాణానికి రూ.45 వేల కోట్ల సహాయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సిగ్నల్ ఫ్రీ ప్రాజెక్టుకు కేంద్ర నిధులు మంజూరు చేయాల్సిన అవసరం గుర్తుచేశారు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు కేంద్ర సహ కారం కోరారు.
హైదరాబాద్ ఫ్యాబ్ సిటీకి సెమీ కండక్టర్ మిషన్ కింద ప్రాధాన్యం ఇవ్వాలనీ కోరారు. కేంద్ర పరిశీలనలో ఉన్న సెమీకండక్టర్ ప్రాజెక్టులకు తుది ఆమోదం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు మహారాష్ట్ర నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇచ్చేట్లు చూడాలని కేంద్రాన్ని మహేష్‌కుమార్ అభ్యర్థించారు. తెలంగాణ విభజన హామీలను పూర్తిగా అమలు చేయాలని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని పూర్తి స్థాయి యూనిట్‌గా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్త జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ పాఠశాలలు మంజూరు చేయాల్సిన ఆవశ్యకత లేఖలో వివరించారు. తెలంగాణకు నిధులు, అనుమతులు ఇస్తేనే మోదీకి రాష్ట్రంపై ప్రేమ ఉందని భావిస్తామనీ, లేదంటే తెలంగాణ ప్రజలు బిజెపి ద్రోహులుగా చూస్తారని హెచ్చరించారు. తెలంగాణ ఏర్పాటుపై గతంలో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను, తేజస్వీ సూర్యా తెలంగాణను పాకిస్తాన్‌తో పోల్చారని విమర్శపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ తన నిరసన ను తెలిపింది..తెలంగాణపై బిజెపి నేతలు విషం చిమ్మడం ఆపాలని, రాష్ట్ర సాధనకోసం తమ ప్రాణాలను తాగ్యం చేసిన అమరవీరులకు గౌరవం ఇవ్వాలని కేంద్రాన్ని కోరిన మహేష్‌కుమార్‌గౌడ్ లేఖలో కోరారు.

# తెలంగాణలో రాజకీయ మార్పునకు నాంది పలకాలి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న ప్రజల ఉత్సాహం తెలంగాణలో రాజకీయ మార్పునకు నాంది పలుకుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పేర్కొన్నారు. సభా ప్రాంగణంలో ఉన్న ప్రజలకంటే రెట్టింపు సంఖ్యలో ప్రజలు బయట ఉన్నారని, ఇది ప్రజల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్ల ఉన్న అపారమైన అభిమానానికి నిదర్శనమన్నారు. ఈ సభ కార్యకర్తల సభ అని, తెలంగాణ ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతం పలికారని తెలిపారు. సికింద్రాబాద్‌లో జరిగిన ఈ భారీ జనసంద్రం, రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అన్న స్పష్టమైన సంకేతమని



పేర్కొన్నారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వచ్చిన ప్రధాని మోడీకి రాష్ట్ర ప్రజలు ఇచ్చిన అద్భుత స్వాగతానికి తెలంగాణ ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీకి తెలంగాణతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని రాంచందర్ రావు పేర్కొన్నారు. హైదరాబాద్ రాష్ట్రం నిజాం పాలన నుంచి భారతదేశంలో విలీనమైన చారిత్రాత్మకమైన సెప్టెంబర్ 17 తేదీనే మోడీ జన్మదినం కూడా కావడం తెలంగాణ ప్రజలకు మరింత గొప్ప భావోద్వేగ అనుబంధాన్ని కలిగిస్తోందన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ముఖ్యమైన రోజని, అదే రోజు దేశ ప్రధానమంత్రి జన్మదినం కావడం విశేషమని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణతో పాటు దేశ అభివృద్ధికి దోహదపడే రూ.9,700 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోడీ దేశానికి అంకితం చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ తెలంగాణ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న పోరాటం జాతిని విభజించే శక్తులపై పోరాటమని ఆయన స్పష్టం చేశారు. దక్షిణాది, ఉత్తరాది పేరుతో దేశాన్ని విభజించే రాజకీయ శక్తులతో పాటు కుటుంబ పాలన పేరుతో దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకుంటున్న కాంగ్రెస్ వంటి పార్టీలకు వ్యతిరేకంగా బిజెపి పోరాటం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు.

# ఫ్యూచర్‌సిటీ నుంచి బందర్ పోర్టుకు గ్రీన్‌ఫీల్డ్ అనుమతి ఇవ్వండి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్,మే10,ప్రభాతవార్త:** ఫ్యూచర్ సీటీ నుంచి బందర్ పోర్టు కు గ్రీన్ ఫీల్డ్ హైవే కి అనుమతి ఇవ్వాలని ప్రభుత్వవిప్ ఆదిశ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం సిఎల్‌పిలో మాట్లాడుతూ తుమ్మడిహట్టి వద్ద ప్రాణహితపై బ్యారేజి నిర్మించడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌తో మాట్లాడి అనుమతి ఇప్పించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణకు అనుమతి కోసం చాలా కాలం గా కేంద్రాన్ని అడుగుతున్నామనీ కానీ చెన్నై,పూనె నగరాల్లో మెట్రో విస్తరణ కు కేంద్రం అనుమతి ఇచ్చిందనీ మనకు ఇవ్వలేదని ఆయన వాపోయారు. రీజనల్ రింగ్ రోడ్డు కు ఇప్పటి వరకు అనుమతులు రాలేదనీ వెంటనే ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం పదేళ్ళలో చేసిన కాళేశ్వరం అక్రమాలు పవర్ ప్లాంట్ల నిర్మాణం, విద్యుత్ కోనుగోళ్ల పైన సిబిఐ విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిఫార్సు చేసిందనీ, విచారణ మొదలయ్యేలా చూడాలనీ ఆయన ప్రధాని మోడీని కోరారు.

# మళ్లీ కొండెక్కిన కోడికూర ధరలు

## స్కిన్‌లెస్ కిలో చికెన్ ధర ట్రిబుల్ సెంచరీ క్రాస్

## బెంబేలెత్తిపోతున్న సామాన్యులు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** మళ్లీ కోడికూర ధరలు కొండెక్కి కూర్చు నున్నాయి. దాదాపు 20 రోజులపాటు సామాన్యుడికి అందుబాటులో ఉన్న చికెన్ ధరలు మళ్లీ భారీగా పెరగడంతో సామాన్యవర్గాలకు చెందిన మాంసాహారులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో స్కిన్ లెస్ చికెన్ ధర రికార్డు స్థాయికి చేరడంతో సామాన్యులు చికెన్ సెంటర్ల వైపు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్‌తోపాటు పలు జిల్లాల్లో చికెన్‌లైవ్ బర్డ్ ధర కిలో రూ.190 - రూ. 220,వరకు ఉండగా స్కిన్ చికెన్ కిలో రూ.300 - రూ.320,ధర పలుకుతోంది. ఇక స్కిన్ లెస్ చికెన్ ధర కిలో రూ. 340 - రూ.360కు చేరింది. చికెన్ ధరలు ఇలా అమాంతం పెరగడానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయని పౌల్ట్రీ వ్యాపారులు విశ్లేషిస్తున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల కోళ్ల మరణాల సంఖ్య పెరిగింది. ఎండల వేడికి కోళ్లు బరువు తగ్గడం, సకాలంలో పెరగక పోవడంతో మార్కెట్‌కు సరఫరా గరిష్టంగా పడిపోయింది. కోళ్ల మేత ధరలు పెరగడం, రవాణా ఖర్చులు భారం కావడంతో ఆ ప్రభావం నేరుగా వినియోగ దారుడిపై పడుతోంది. శుభకార్యాల సీజన్ కావడంతోపాటు మార్కెట్‌కు వచ్చే కోళ్ల సంఖ్య తగ్గడం వల్ల డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా లేక ధరలు భగ్గుమంటున్నాయి. చికెన్ ధరలతో పాటు కోడిగుడ్ల ధరలు కూడా సామాన్యుడికి భారంగా మారుతున్నాయి. గతంలో రూ.5గా ఉన్న గుడ్డు ధర ఇప్పుడు పలు ప్రాంతాల్లో రూ. 7 నుండి రూ.8 వరకు విక్రయిస్తున్నారు. పౌల్ట్రీ రంగం ఎదుర్కొంటున్న సవాళ్ల వల్ల ఈ పెరిగిన ధరలు మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# బండి సంజయ్‌ని బర్తరఫ్ చేయాలి

## పిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను మంత్రిమండలి నుంచి బర్తరఫ్ చేసి బాధిత బాలికకు న్యాయం చేయాలని టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ 'భేటీ పడావో భేటి బచావో' కార్యక్రమంమహిళలకు భద్రత గౌరవం కల్పించాలనే చిత్త శుద్ధిలేని వృథా ప్రయాస కార్యక్రమం కేవలం ప్రచారం కోసం చేస్తున్నరాని ఆమె దుయ్యబట్టారు. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలలో 47 మంది ఎమ్మెల్యేలు మహిళలపై అత్యాచారాల ఆరోపణలు ఎదుర్కొంటున్నవారే ఉన్నారని ఆమె ఆరోపించారు. అలాంటి ప్రజా ప్రతినిధులను పెరోల్‌పై విడుదల చేసి బిజెపి అగ్రనాయకత్వం భుజాలపై చేతులువేసుకొని తిరుగుతుంటే భద్రత ఎలా ఉంటుందని ఇలాంటి నేరాల నియంత్రణ చేయడం ఎలా జరుగుతోందని ప్రశ్నించారు. బండి సంజయ్ కొడుకు 50వేల రూపాయలు బాధిత కుటుంబంకు ఇచ్చానని ఇంకా ఐదు కోట్లు డిమాండ్ చేస్తున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారని ఆయన ఏ తప్పు చేయకపోతే ఎదుటివాళ్ళు బెదిరింపు వసూళ్ళకు దిగితే ఎందుకు ఇచ్చావని ఆమె ప్రశ్నించారు. ముందు బండిసంజయ్ కొడుకు భగీరథ్‌ను అరెస్టు చేయాలని కోరారు. బండి సంజయ్ కొడుకు అరాచకాలు చేయడం సరికాదని సంజయ్ నీ కేంద్రమంత్రిగా బర్తరఫ్ చెయ్యాలనీ సంజయ్ కొడుకుని అరెస్ట్ చెయ్యాలనీ ఆయన సంజయ్ కొడుకుని సమర్థించుకోవడం సరికాదు అని ఆమె చెప్పారు. రాష్ట్రంలో మహిళలను కాపాడాల్సిన బాధ్యతగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందనీ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తపన పడుతున్న రాష్ట్రంలో ఇలాంటి నేరాలకు బిజెపి నాయకగణం ఇలాంటి తప్పుడు పనులకు పాల్పడటం సరికాదని ఆమె ఆవేదన చెందారు.

# బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** మైనర్ బాలికపై లైగింక వేధింపులకు పాలనపడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. భగీరథ్‌పై ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం కాకుండా హోంశాఖ, డీజీపీ ఈ కేసు విషయంలో కఠినంగా వ్యవహరించాలని, తక్షణమే అరెస్ట్ చేసి, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన బాధితురాలి కుటుంబంపైనే కరీంనగర్‌లో అక్రమంగా కేసులు బనాయించారని, నిందితుడి వేధింపులు, పోలీసుల వేధింపులు తట్టుకోలేక బాలిక రెండుసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. భగీ రథ్‌పై గతంలోనూ మహేంద్ర యూనివర్సిటీలో ర్యాగింగ్ కేసులున్నాయని, బండి సంజయ్ తన రాజకీయ, అధికార బలంతో కేసును ఉపసంహరించుకోవాలంటూ బాధితులపై దాడులు జరిపే అవకాశం ఉందన్నారు. ఈ కేసును కూడా పక్కదోవ పట్టించే పరిస్థితి కనపడుతోందని, బాధితురాలు, ఆమె కుటుంబానికి తక్షణమే పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తూ, బాలిక కుటుంబంపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని జాన్ వెస్లీ డిమాండ్

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించడానికి నేడు తుది గడువు

## అపరాధ రుసుం రూ.7వేలతో అవకాశం

## ఇంటర్ బోర్డు సెక్రటరీ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు చెల్లింపు గడువును రూ. 7వేల అపరాధ రుసుంతో చెల్లించడానికి అవకాశం కల్పిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు అపరాధ రుసుంతో చెల్లించడానికి నేటి(సోమవారం) వరకు అవకాశం కల్పిస్తున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రెండుసార్లు అపరాధ రుసుం రూ. 2వేలు, రూ. 3వేలతో అవకాశం కల్పించగా.. రూ. 7వేల అపరాధ రుసుంతో చెల్లించడానికి నేటి వరకు అవకాశం కల్పించినట్టు బోర్డు కార్యదర్శి ప్రకటనలో పేర్కొన్నారు.
ఇప్పటి వరకు సుమారు 4 లక్ష మంది వరకు ఫీజును చెల్లించినట్టు అధికారులు చెబుతున్నారు. మొదటి సంవత్సరంలో ఇంప్రూవ్‌మెంట్‌తోపాటు, ఫెయిలైన విద్యార్థులు కలిపి జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 2,70,141 మంది ఫీజు చెల్లించగా.. సెకండియర్ విద్యార్థులు 1,30,856 మంది ఫీజును చెల్లించారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 12న విడుదల చేయగా.. ఏప్రిల్ 13 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 4,89,123 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా.. వారిలో 3,23,807 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 5,07,948 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైతే వారిలో 3,58,490 మంది ఉత్తీర్ణత సాధించారు. రీకౌంటింగ్ కోసం 7వేల దరఖాస్తులు రాగా.. రీవెరిఫికేషన్ కోసం 38వేలు దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు.

# తెలంగాణపై శీతకన్ను తగదు

## ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం పాలు పంచుకుంటుందన్న భావన ప్రతి పౌరుడికి కలిగేలా సమాఖ్య విధానంలో కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలి కానీ తెలంగాణ పైన శీతకన్ను చూపిస్తూ అభివృద్ధిని అడ్డుకొనే ప్రయత్నం చేయవద్దని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ కోరారు. ఆదివారం సిఎల్‌పిలో విలేఖరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రధాని మోదీ రెండు కళ్లలా చూడాలని, రాజకీయ విభేదాలతో ముడిపెట్టకుండా వివిధ ప్రాజెక్టుల అనుమతులు, నిధులు ఇవ్వడంతోపాటు పాలమూరు రంగారెడ్డి కి జాతీయ హోదా ఇస్తే సంతోషిస్తామనీ తెలిపారు. డబల్ ఇంజన్ సర్కార్ అయితేనే సహకరిస్తామన్న భావన వద్దనీ ఎందరో అమరవీరుల త్యాగఫలం తెలంగాణ ఏర్పాటైందనీ భారత ప్రధానమంత్రిమోదీ, బిజెపినాయకులు తెలంగాణ పైన ప్రేమ పెంచుకోవాలే కానీ రాష్ట్రఏర్పాటును తల్లిని చంపి బిడ్డను బ్రతికించారని, పాకిస్తాన్‌తోపోల్చి కించపరిచే మాటలతో తెలంగాణీయులను ద్వితీయశ్రేణిపౌరులుగా తిరస్కారభావంతో చూడవద్దని కోరారు. బిఆర్ఎస్ పాలనలోని అక్రమాలపై కేంద్రం వెంటనే స్పందించాలని, కాళేశ్వరం పైన సిబిఐ విచారణ వెంటనే ప్రారంభమయ్యేలా చొరవ చూపించాలనీ అన్నారు. విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, విద్యుత్ కొనుగోళ్లపైన సిబిఐ విచారణ కు రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిందనీ దీనిపైన కేంద్ర ప్రభుత్వం స్పందించి అక్రమార్కులను కటకటాల వెనక్కి పంపాలని కోరారు.

# తెలంగాణపై బిజెపి సవతితల్లి ప్రేమ

## రాష్ట్ర హితం ఆలోచించని ఆ పార్టీ ఎంపిలు

## ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పైన మొదటి నుంచి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారనీ, ఏడు మండలాలను ఆంధ్రాకు ఇచ్చారనీ, పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పారుకాని ఆ తర్వాత ఆ ఊసే లేదు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం సిఎల్‌పి కార్యాలయంలోని మీడియా సెంటర్‌మాట్లాడుతూ ఈ 12 యేళ్లలో కేంద్రం నుంచి తెలంగాణ కు తీసుకువచ్చిన నిధులు ఎంతో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి మంత్రులు, ఎంపిలు చెప్పాలనీ డిమాండ్ చేశారు. పోలవరానికి జాతీయ హోదా ఇవ్వడంతో అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయనీ తెలిపారు. మా పాలమూరు బిడ్డలు భారతదేశంలో లేరా? ఎందుకింత నిరక్ష్యమనీ ఆగ్రహం వ్యక్తంచేశారు. గుజరాత్ లో గిప్ట్ సిటీ పెట్టి పారిశ్రామిక రాయితీలు ఇస్తున్నారనీ హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కు కూడా రాయితీ లు ఇస్తే బాగుండేదనీ ఆయన అభిప్రాయపడ్డారు. మెట్రో విస్తరణకు కేంద్రం సహకారం లేకపోవడంతో సొంత నిధులతో చేపట్టాల్సి వస్తోందనీ వాపోయారు. మోడీని చూడగానే తెలంగాణ బిజెపి నాయకులు నోరుమెదపడం లేదనీ, కేంద్రం ఇచ్చే గ్రాంట్లు, నిధులు అన్నింట్లో ఆంధ్రప్రదేశ్ తో పోల్చినప్పుడు తెలంగాణకు అన్యాయం జరుగుతోందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రకు నిధుల వరద పారుతోంది ఎనిమిది మంది బిజెపి ఎంపిలను గెలిపించిన తెలంగాణ ను మాత్రం నిర్లక్ష్యంచేస్తున్నారని దుయ్య బట్టారు. తెలంగాణ బిజెపి ఎంపీల నోరు పెద్ద దిప్రతిపక్షాలను విమర్శిస్తున్నారేగానీ రాష్ట్రం కోసం నిధులు, ప్రాజెక్టులు తీసుకువద్దామన్న ఆలోచన చేయడం లేదనీ ఆరో పించారు. పదేళ్ల అనేక అక్రమాలకు పాల్పడిన కెసిఆర్‌ను అరెస్టు చేయడంలేదని దీనితోనే ఫెవికాల్ కంటే ధృఢమైన బిజెపి,బిఆర్ఎస్ బంధం బయట పడుతోందని ఆరోపించారు. అమరావతి నిర్మాణం కోసం వేల కోట్లు ఇస్తున్న కేంద్రం భారత్ ఫ్యూచర్ సీటీ కి రూపాయి ఇవ్వకపోగా దాని నిర్మాణానికి బిజెపి నాయకులు అడ్డు పడుతున్నారనీమరోవైపు ఆ పార్టీ ఎంపీలు రాష్ట్ర హితం కోసం ఆలోచడం లేదని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారనీ ఆయన వివరించారు.

